క్లుప్తంగా

మంచినీటి పథకం ప్రారంభం



నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న కృష్ణదాస్

సారవకోట: మండలంలోని ఎస్సీ జరాళి గ్రామంలో పంచాయతీ నిధులు రూ 1.5 లక్షలతో ఏర్పాటు చేసిన మంచినీటి పథకాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ పొన్నాన స్వాతి, జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నాన మోహనరావు, యాళ్ల శ్యామసుందరరావు, రావాడ భాస్కరరావు ఉన్నారు.

ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందించి..



సంధ్యకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ భాగ్యరేఖ

పాతపట్నం: సీతారాంపల్లి గ్రామానికి చెందిన కుప్పిలి సంధ్య అనారోగ్యంతో పాతపట్నం సీహెచ్‌సీలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ డకర భాగ్యరేఖ సొంత ఖర్చులతో శుక్రవారం పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి ఈ నెలకు మంజూరైన వితంతు పింఛన్ మొత్తం మూడువేల రూపాయలను సంధ్యకు అందించి ఆదర్శంగా నిలిచారు. అలాగే అదే గ్రామానికి చెందిన సంధ్య తల్లి కుప్పిలి లక్ష్మి కూడా అక్కడే ఉండడంతో ఆమెకు కూడా వితంతు పింఛన్ అందజేసింది. దీంతో సంధ్య కుటుంబసభ్యులు వలంటీర్ భాగ్యరేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈవోపీర్డీ ప్రసాద్ పండా, బూరగాం సచివాలయ సిబ్బంది వలంటీర్‌ను అభినందించారు.

ఓటు వేసే విధానంపై అవగాహన



మెట్టూరులో అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి లిల్లీరాణి

కొత్తూరు: ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై మెట్టూరు, మెట్టూరు బిట్-1, 2 ఆర్ కాలనీల్లో పాతపట్నం నియోజకవర్గం స్వీప్ నోడల్ అధికారి, ఐటీడీఏ డిప్యూటీ డీఈవో అంపిలి లిల్లీరాణి శుక్రవారం అవగాహన కల్పించారు. వయోవృద్ధులు, దివ్యాంగులతో పాటు థర్డ్ జండర్లు పాల్గొన్నారు. వృద్ధులు, దివ్యాంగులతో ఈవీఎంలో ఓటు వేయించే విధానాన్ని తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ వలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో వలసల నివారణ కోసం ఉపాధిహామీ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. మండలంలో కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పనుల గుర్తించుటకై గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన పనులను చేపట్టడానికి అందరూ ఆమోదం తెలపాలన్నారు. వచ్చే ఏడాదికి గుర్తించిన పనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉండేలా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనుల వద్ద వేతనదారులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు రెండు పూటలు పనులు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పంచాయతీలో ఉన్న చెరువులు, చెక్‌డ్యామ్‌లు, చప్టాలు, పిల్లకాలువల్లో పనులు చేయాలని తీర్మానించుకున్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

జలుమూరు: స్వయంశక్తి సంఘాల్లోని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇన్‌చార్జి ఏపీఎం ఆర్.తివిటినాయుడు అన్నారు. శుక్రవారం స్వయం సంఘాల సభ్యులకు అదనపు ఆదాయం, చేతి, కులవృత్తులు, చిరు వ్యాపారాలపై శిక్షణ ఇచ్చి మాట్లాడారు. ప్రధానంగా ప్రతి మహిళా నెలకు రూ.పది వేలు పొంది ఏడాదికి లక్ష ఆదాయం పైగా పొందేవిధంగా ఉండాలన్నారు. దీనికోసం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంక్ లింకేజీలు, రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు.

విద్యార్థులకు పెన్నులు పంపిణీ

జలుమూరు: చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన పాస్టర్ తమ్మినేని రవికుమార్ సమకూర్చిన 1100 పెన్నులను విద్యార్థులకు హెచ్‌ఎం కె.ముఖలింగం శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులను దాతలు ప్రోత్సహించడం ద్వారా వారు చదువుపై మరింత శ్రద్ధ చూపుతారన్నారు. ఉపాధ్యాయిని వి.శ్రీవాణి ఉన్నారు.

ఘనంగా కలశ నిమజ్జనోత్సవం

సరుబుజ్జిలి: భవానీ మాలాధారణ భక్తుల 41 రోజుల దీక్ష పరిసమాప్తం కావడంతో శుక్రవారం మండలంలోని పురుషోత్తపురం గ్రామ భవానీభక్తులు అమ్మవారి కలశనిమజ్జన కార్యక్రమం వంశధారనదీతీరంలో నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పూజలు చేసి, శరణఘోషల మధ్య మేళతాలాలతో కళశాన్ని ఊరేగించారు. అనంతరం మంగళహారతులు చేసి కళశాన్ని నదిలో నిమజ్జనం చేశారు.

బడి మారింది

ప్రగతి పర్వం



ఆకర్షణీయంగా ఉన్న రావిచెంద్రి పాఠశాల భవనాలు

సర్కార్ బడులకు మహర్దశ పట్టింది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు-నేడు పథకం నిధులతో సర్వాంగ సుందరంగా దర్శనమిస్తున్నాయి. గతంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా కనిపిస్తున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా బడికి వెళ్లేలా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యా బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులకు గట్టి నమ్మకం ఏర్పడేలా తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారించడంతో సరస్వతీ నిలయాలు సగర్వంగా నిలబడుతున్నాయి. -ఎల్.ఎన్.పేట

పాఠశాలకు ఆనందంగా వెళ్తున్నా..



నా పేరు గంగారపు భాను. ఎల్.ఎన్.పేట మండలం శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీలోని పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. గతంలో బడికి వెళ్లాలంటే భయంగా ఉండేది. తాగడానికి నీరుకూడా ఉండేది కాదు. ఇప్పుడు మా పాఠశాల చాలా బాగుంది. చూడటానికి ఎంతో అందంగా ఉంది. 'నాడు-నేడు' పథకం ద్వారా అన్ని సదుపాయాలు కల్పించారు. దీంతో పాఠశాలకు ఆనందంగా వెళ్తున్నా. మా ఉపాధ్యాయులు కూడా పాఠాలను చాలా చెబుతున్నారు. ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీరు, అత్యాధునిక సౌకర్యాలతో ఉన్న మరుగుదొడ్లు, తరగతి గదులు, చుట్టూ మొక్కలు.. ఇలా ఎన్నో రకాలుగా మా స్కూల్ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రైవేటు పాఠశాల్లో చదివే నా తోటి స్నేహితులు మా ప్రభుత్వ పాఠశాల బాగుందని చెపుతుంటే నాకు ఎంతో సంతోషంగా ఉంటుంది.

బడి బాగుపడింది



నాపేరు అశోక్ పాణిగ్రహి. లక్ష్మీనర్సుపేట పాఠశాల కమిటీ సభ్యుడుగా ఉన్నాను. నా చిన్నప్పుడు బడికి ఇప్పటి బడికి ఎంతో తేడా ఉంది. గతంలో ప్రభుత్వ బడుల్లో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకంలో ఎంతో బాగా తయారు చేశారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

- నాడు శిథిలం.. నేడు సర్వాంగ సుందరం
- విద్యా వ్యవస్థలో సమూల మార్పులు
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

నాడు

పెచ్చులూడి పడే శ్లాబ్‌లు, పగిలిపోయిన గచ్చు(ఫ్లోర్), వేసవిలో ఉక్కబోత, నేల మీద, చెట్లు కింద చదువులు, తగినన్ని తరగతి గదుల్లేక ఇబ్బందులు, మంచినీరు కరువు, మరుగుదొడ్లు లేవు.. ఇలా చెప్పుకుంటే ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సమస్యలే.

ఎల్.ఎన్.పేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలు ఇలా..	
మొత్తం పాఠశాలలు	47
నాడు-నేడు ఫేజ్-1లో ఎంపిక చేసిన పాఠశాలలు:	16
ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు:	రూ.3.04 కోట్లు
పనుల కోసం ఖర్చు చేసిన నిధులు:	రూ.3.01 కోట్లు

నేడు



నాడు-నేడు నిధులతో అభివృద్ధి చేసిన రావిచెంద్రి పాఠశాల

కార్పొరేట్ విద్యాలయాలను తలదన్నేలా తీర్చిదిద్దిన బడులు.అకట్టుకునే రంగులు. ఆర్వో ప్లాంట్ ద్వారా మంచినీటి సదుపాయం, పరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లు.విశాలమైన తరగతి గదులు, వాటిలో ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు ఇలా అన్ని సౌకర్యాలు కల్పించారు.



నాడు-నేడు పాఠశాల తరగతి గదిలో విద్యా బోధన



హిరమండలం: పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పింఛన్.. ఆనందం పెంచెన్..

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక పింఛన్లను పెంచడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన మూడు వేల రూపాయలను నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే కొత్త పింఛన్లను సైతం అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. లబ్ధిదారులతో కలిసి సీఎం జగన్ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు క్షీరాభిషేకాలు చేశారు.



కొత్తూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: ఎమ్మెల్యే రెడ్డి శాంతి నుంచి కొత్త పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు



పాతపట్నం: పెద్దమల్లిపురంలో పింఛన్‌లను పంపిణీ చేస్తున్న మండల సచివాలయ కన్వీనర్ ఎనుగుతల సూర్యం



సరుబుజ్జిలిలో కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు తదితరులు

'ఆడుదాం-ఆంధ్రా' పోటీలు విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మధుసూదనరావు

నరసన్నపేట: మండల స్థాయిలో ఈ నెల తొమ్మిదో తేదీన నిర్వహించనున్న 'ఆడుదాం-ఆంధ్రా' ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో బి.మధుసూదనరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పీడీలు, పీఈటీలతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. సచివాలయస్థాయిలో విజేతలుగా నిలిచిన వారితో మండలస్థాయి పోటీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ రామకృష్ణారావు ఉన్నారు.

పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ



పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న కృష్ణచైతన్య తదితరులు

నరసన్నపేట: పెరటి కోళ్ల పెంపకం ద్వారా స్వయంశక్తి సంఘాల్లోని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండల మహిళా సమాఖ్య, వైఎస్సార్ కాంత్రి పథం ఆధ్వర్యంలో 50 యూనిట్ల కోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ ధరకు పెరటి కోళ్లను ప్రభుత్వం సమకూర్చుతోందన్నారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చింతు అన్నపూర్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, సర్పంచ్ బూరల్లి శంకర్, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు చింతు శ్రీదేవి, లుకలాపు కళావతి, వైఎస్సార్ సీపీ నాయకులు పాగోటి రాజారావు, పి.గోవిందరావు, దండి జయప్రకాశ్, ఏసీ కొండలరావు, ఏపీఎంలు సాయిలక్ష్మి, హేమసుందర్ ఉన్నారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో ఇటీవల ప్రమాదవ శాత్తూ మరణించిన పల్లి అప్పన్న భార్యలక్ష్మికి వైఎస్సార్ బీమా చెక్కును కృష్ణ చైతన్య అందించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆత్మ పీడీ రామచంద్రరావు

ఆమదావలస: శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎ.రామచంద్రరావు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆత్మ ఆర్థిక సౌజన్యంతో వారం రోజులపాటు పుట్టగొడుగుల పెంపకపై యువ రైతులకు ఇచ్చిన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ రైతులు శిక్షణ పొందిన అంశాలను ఆకలింపు చేసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.గ్యలక్ష్మి పాల్గొన్నారు. శిక్షణ పొందిన యువ రైతులకు శిక్షణ సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి సునీత, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పెంచాలి



సిరుసువాడలో అంతర పంటలను పరిశీలిస్తున్న సిబ్బంది

కొత్తూరు: ప్రకృతి వ్యవసాయాన్ని పెంచాలని సంబంధిత అధికారులు సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో శుక్రవారం కొత్తూరులో సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఏడు సంవత్సరాలుగా ప్రకృతి విధానంలో వ్యవసాయం సాగు చేస్తున్నట్టు చెప్పారు. సాగు వలన కలుగు ప్రయోజనాలు రైతులకు వివరించాలన్నారు. చిరుధాన్యాల సాగు పెంచాలని చెప్పారు. ఈ ఏడాది 60 ఎకరాల్లో చిరు ధాన్యాల సాగు చేసేందుకు సిద్ధం చేసినట్లు మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ చెప్పారు. అనంతరం సిరువాసుడ, కొత్తూరు, లబ్బ గ్రామాల్లో ఏటీఎం పద్ధతిలో సాగు చేస్తున్న అంతర పంటలను పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఎస్ఎఫ్ఏఎస్ గోవిందరెడ్డి, శివాజీ చిన్నమ్ముడు, హేమంతు, శ్రీనివాసరావు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఆమదాలవలస: మరమ్మతులు, తీగలను మార్చే పనుల నిమిత్తం ఆమదాలవలస పట్టణంలో ఆదివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.భయ్యన్నాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆమదాలవలస కోర్టు, విద్యానగర్, మున్సిపల్ ఆఫీస్, ధర్మారావు క్వార్టర్స్, సాయినగర్, చంద్రయ్యపేట, కిల్లి వారి క్వార్టర్స్, కృష్ణాపురం, సవర్రాజు రైస్ మిల్ల్ తదితర ప్రాంతాలకు కరెండు సరఫరా నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమం చేరువ

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- రామకృష్ణాపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



చరణ్‌దాస్‌పురంలో బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని నరసన్నపేట శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రామకృష్ణాపురం సచివాలయ పరిధిలోని రామకృష్ణాపురం, మదనాపురం పంచాయతీలలో సర్పంచ్‌లు సాధు సతీష్, పొన్నాన స్వాతి ఆధ్వర్యంలో రామకృష్ణాపురం, చరణ్‌దాస్‌పురం, మదనాపురం, జరాళి, చంద్రయ్యపేట 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు ఏ ఒక్కరి ప్రమేయం లేకుండా సక్రమంగా అందుతున్నాయన్నారు. చంద్రయ్యపేట గ్రామంలో రచ్చబండ నిర్మించాలని, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఆయన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా పంచాయతీకి నిధులు మంజూరు అవుతాయని వాటితో నిర్మించాలని సర్పంచ్‌ను సూచించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, నాయకులు బాడాన కృష్ణారావు, గద్దిబోయిన గోవిందరావు, శంకరబాబు, జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, పొన్నాన మోహనరావు, రావాడ శ్రీనివాసరావు తదితరులున్నారు.

నేడు కూర్మనాథపురంలో..

సారవకోట: రామకృష్ణాపురం సచివాలయం పరిధి కూర్మనాథపురం, కె.జె.పురం పంచాయతీల్లో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ తెలిపారు.

వంద రోజులు పని కల్పించాలి



మాట్లాడుతున్న ఏపీడీ మురళీకృష్ణ

జలుమూరు: ఉపాధి హామీ పథకం వేతనదారులకు వంద రోజులు పని కల్పించాలని నరసన్నపేట క్లస్టర్ ఏపీడీ మురళీకృష్ణ అన్నారు. జలుమూరు ఉపాధి కార్యాలయంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధానంగా టెక్నికల్ అసిస్టెంట్లు నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించాలని, అలాగే ప్లాంటేషన్ సక్రమంగా చేయాలన్నారు. జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. ఈయనతోపాటు ఏపీవో పట్ట సోమేశ్వరరావు, క్లస్టర్ టీఏ జనార్దన్ ఉన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ



హిరమండలం: మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియపుట్టిలో మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, ఎంపీడీవో చంద్రకుమారి

హిరమండలం: ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరమని చెప్పారు. మేజర్ పంచాయతీ హిరమండలం సచివాలయం-2 పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా శుక్రవారం నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలివిడతలో లక్షలాది మందికి వైద్యసేవలు అందిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసారి కంటి వైద్యానికి సంబంధించిన సేవలు అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శైలజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏపీ సురేష్, సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ బాలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.రామారావు, తౌడు, శ్రీను, సురేష్, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు ఉన్నారు.

కుళాయి పనులకు శంకుస్థాపన



సైరిగాంలో భూమిపూజ చేస్తున్న కృష్ణచైతన్య

జలుమూరు: ప్రజలకు సురక్ష మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బీసీ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిధి సైరిగాంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీనికి ముందు కొమనాపల్లిలో డీఎఫ్ నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, మండల సలహాదారు పైడి విఠలరావు, నాయకులు ధర్మాన రమణమూర్తి, ముసలి నాయుడు ఉన్నారు.